

బుడ్డి దీపం మినుకు మనుకు మంటు వెలుగుతోంది. రకరకాల పురుగులు ఆ దీపం చుట్టు తిరుగుతున్నాయి. కొన్ని ఆ మంటలో తమ ప్రాణాల్ని కోల్పోతున్నాయి. తమ ముందే తమలాంటి జీవులు నాశనమై పోతున్నా ఆపురుగులు మాత్రం దీపంబుడ్డి చుట్టు ప్రదక్షణలు చేస్తూనే ఉన్నాయి

అలాగే చాపమీద పడుకొన్న రత్నం ఆలోచనలు కూడ మెదడు చుట్టు...

గిట్టిగా ఓ నిట్టూర్పు విడిచి రెండేళ్ళు కుర్రాణ్ని జోకొడుతు మళ్ళీ ఆలోచిస్తునే ఉన్నాడు.

''ఏంచెయ్యాలి'' అనే మనసులోని ఈ ప్రశ్నకు మాత్రం సమాదానం ఎంత వెదికినా దొరకడంలా.

పెళ్ళై పదేళ్ళు నిండొస్తున్నా చంటిబిడ్డ ఏడుపు ఇంట్లో వినిపించకపోయినప్పుడు ఇంతగా ఆలోచించలేదు.

పడక దగ్గరకు చేరిన పార్వతి మందులనీ మంత్రాలనీ, మొక్కుబడులనీ ఎన్ని ఎకరువు పెట్టినా, ఏడుపే పెట్టినా వాటి గురించి ఇంతగా ఆలోచించ లేదు

పక్కింటి రాణిని ఉద్యోగం జేసుకొనేవాడికి వాళ్ళ అమ్మ బాబు కట్టబెడుతున్నప్పుడు ఓ రాత్రి అదొచ్చి ఏడ్చినప్పుడు తనూ దానిఒళ్ళో తలబెట్టి ఏడ్చాడేకాని ఏంచేద్దామని మాత్రం ఇంతగా ఆలోచించలేదు.

వాళ్ళ బాబు జేసిన అప్పుకోసం ఇల్లు, ఇళ్ళస్థలం ఖాళీజేసి వెళ్ళిపోయినప్పుడు కూడా ఇంతగా ఆలోచించలేదు.

నీలా పాలేరుతనం జేసుకొనేవాళ్ళు స్టీలు గ్లాసులు కొంటున్నారని బోలెడంత సామాను సంపాదించు కొంటున్నారని, వాళ్ళ వాళ్ళ పేర్లు ఉదహరించి తననికూడా అలా సంపాదించమని అత్తా పెళ్ళాం పాలబువ్వెట్టి చెప్పినప్పుడు కూడా ఇంతగా ఆలోచించలేదు.

పడక్కి చేరిన పార్వతి ''గవురుమెంటోళ్ళు గేదల్నిఊరిగే ఇత్తున్నరంట. నువ్వుకూడ ఓ కాగితం ఎట్టు'' అంటే,

''మనకెందుకేవదవగొడవ,పిచ్చిపిచ్చిఆలోచల్నన్ని ఎట్టుకోక'' అంటు ఇంకోమాట అనడానికి అవకాశం లేకుండా చేసేవాడే కాని ఎప్పుడు దేన్నిగురించి ఆలోచించేవాడేకాదు.

వాడు పాలేరుతనం జేరిన దగ్గరనుండి ప్రొద్దుట వెళ్ళడం రాత్రికి ఇంటికి రావడం. పెళ్ళిగాక ముందు దొరోరింటికాడ రొండుపూట్ల భోజనం. పార్వతితో మనువైనాక మాత్రం ఇంటిదగ్గరే భోజనం. ఖాళి ఉంటె ఇంటికి రావడం లేకపోతే పెళ్ళెం భోజనం తీసుకు వెళ్ళడం.

జీతంగింజలు తెచ్చి ఇంటిదగ్గర వెయ్యడం వరకే తననంతు. తరువాత విషయాలేమి అతనికి పట్టవు. గానుగెద్దుల జీవితం గడిపెయ్యడం మినవో, ఆలోచించడమనే ఇబ్బందిని బుర్రకు ఎప్పుడు పెట్టలేదు.

నిస్సహాయుడైన చినబాబు ముఖం పదేపదే గుర్తొస్తోంది వాడికి. బాధతోకూడిన చినబాబు మాటలు పదేపదే మార్మోగుతున్నాయి వాడి చెవుల్లో.

ఎద్దులా కట్టపడ్డాడు, కుక్కలా విశ్వాసంగా బ్రతికాడు రాజారావుగారి దగ్గర. తన ఎనిమిదోఏడు కమతంలో జేరాడు. అప్పటినుండి ఇక్కడే. ఏ రోజు ఆయనతో నిష్ఠూరమైనమాట అనిపించుకోలేదు. ఈ రోజు ఆయనకు తెలియకుండ ఏంచెయ్యాలన్నా మనసు గిజగిజ లాడుతోంది రత్నంకు.

చిన్నప్పటినుండి రత్నం రత్నం అంటు తన వెంట తిరిగిన చినబాబు, తనకు పెళ్ళైనప్పుడు కమతానికి నాగాపెడితే తనని చూసేవరకు గిజగిజ లాడిన చినబాబు, బడికి శలవున్నప్పుడల్లా తనవెనకే తిరుగుతు తన మాటలు వింటు, తను కోసిచ్చె పుచ్చకాయలు, దోసకాయలు, ముంజికాయలు, కొబ్బరికాయలు తిన్న చినబాబు, ఈ రోజుకు పెద్ద వాడైనా పట్టణంనుంచి వచ్చిన తనతో కాసేపన్న మాటలు చెప్పె చినబాబు అడుగుతుంటే కాదన్నాడు కాని ... కాని మనసులో మాత్రం అవి తుఫానుని రేపుతున్నాయి.

ఇవాళ ఇంటికి చేరిన రత్నం స్నానం భోజనం అయిందనిపించి, తనతో ఒక్కమాట కూడా మాట్లాడకుండా చాపమీద పడుంవాల్సిన మొగుడి ప్రవర్తనకి కారణం తెలియక తికమక పడుతోంది పార్వతి.

రోజు ఇంటికి చేరిన దగ్గరనుండి చంటాణ్ని ఎత్తుకుని, వాణ్ని మురుచుకొంటు, వాడితోపాటే స్నానం భోజనం పూర్తిచేసి చాపమీద చేరి చెల్లియో చెల్లకో పద్యాలు రెండు మూడు పాడుతుంటె, చంటాడు వాడికి తోసిన కేకలు వాడేసేవాడు. అలసిచ్చిన శరీరంతో ఆనందంగా కాసేపు గడిపి, బాబుకొడుకులిద్దరు ఒకరికి తెలియకుండా, ఒకరు నిద్రలోకి జారుకునేవారు.

పార్వతి ఇల్లు సర్దుకొని ప్రక్కమీద చేరేసరికి ఒకనిద్ర తీసేవాడు రత్నం.

ఈ రోజు కొడుకుతో కూడ పలకకుండా అదేపనిగా ఎదో ఆలోచిస్తున్న రత్నాన్ని చేరింది పార్వతి ఇంటిపని పూర్తిచేసుకొని.

చాపమీద మొగుడి ప్రక్కని చాలసేపు

కూర్చుంది. చూసిన తనని గమనించిన రత్నంతో "దీపం తీసెయ్యనా" అంది.

"ఊఁ" అన్నాడు. ప్రశ్నకు సమాధానం చెప్పాలి అనేభావం మినహా అంగీకారమో అనంగీకారమో లేదందులో.

దీపం తీసి దరిజేరిన పార్వతి మొగుడి రొమ్ము మీది రోమాలు మెల్లగా నిమురుతు "ఎంటి ఒక రకంగా ఉన్నావ్" అంది.

మౌనంగా ఉండిపోయాడు రత్నం.

వాడి జుట్టులోనికి వ్రేళ్ళు పోనిచ్చి తల నిమురుతు "ఏదో ఆలోచిస్తున్నావ్ నాకు చెప్ప కూడదా" అంది.

తన మనసులోని ఆలోచనల భారాన్నంతా భార్యతోచెప్పి దించేసుకుందామనే అనుకున్నాడు.

"అరే, ఈ విషయం మనిద్దరికి తప్ప మూడో వాడికి తెలియగూడదురా రత్నం" అన్న చినబాబు మాట మనసుని కట్టేయడంతో —

"ఆఁ ఏంలేదే" అంటు మరోమాట మాట్లాడ నీయలేదు.

* * *

బారుగదూది పరుపుమీద సీలింగ్ ఫ్యాన్ క్రింద పడుకొన్న రాజారావుగారి చిన్నబ్బాయి భాస్కర్‌కు నిద్రరావడంలేదు.

రెండురోజుల్లో వాడిడబ్బు వాడికి ఇవ్వకపోతే తన పరువంతా మునిసిపాలిటీవారి మురుగుకాల్వలో కలిపేస్తాడు వాడు.

ఓ అమ్మాయి దగ్గరనుండి ప్రేమలేఖ రావడంతో రెండువందలు అప్పుతీసుకొని మరీ పార్టీచేసి పారేశాడు. శేఖర్ ఇచ్చేటప్పుడే ఖండితంగా చెప్పాడు ఎలాంటి మొహమాటం లేకుండా చెప్పాడు, నాలుగు రోజుల్లో ఇచ్చెయ్యాలని. లేకపోతే వాడెలాంటివాడో భాస్కర్‌కు తెలుసు.

పార్టీఅయి రెండవరోజునే అడిగాడు డబ్బుగురూ అని. "ఇంటికెళ్ళి తెచ్చి ఇచ్చేస్తాను"అని సాయంత్రం వాడు చూస్తుండగానే క్లాసుకూడ ఎగ్గొట్టి బయలుదేరి ఇంటికి చేరుకొన్నాడు.

ఇంటికైతే చేరాడుగాని డబ్బు ఎలా అనేది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోయింది.

రెండుమూడు వందలుకాదు రెండు మూడు వేలు దుబారాగా ఖర్చుచేసిన తన కుటుంబానికి వచ్చే నష్టమేమిలేదు. కాని...కాని తండ్రి రాజారావు మరీ కర్కోటకుడు.

"ఎంతకావాలన్నా తీసుకో, కాని ఎందుకు కావాలో మాత్రం చెప్పు" అంటాడు. తల్లి సుభద్రమ్మ మరీ గడుసుపిండం. "నాన్నగారినే అడక్కపోయావురా" అంటు సన్నాయి నొక్కులు నొక్కుతుంది.

సరె. అన్నగారి దగ్గరకు వెళదామంటే — ఓ అధికారి మీద మరో అధికారికి ఫిర్యాదుచేస్తే, ఏమిచెయ్యకపోగా పిర్యాదుపత్రం ఆ అధికారికే పంపినట్లు తండ్రిగారికి కబురుచేసి మరీ కనుక్కొంటాడు, "వీడికి డబ్బెందుకు ఇవ్వనన్నారు" అని.

అసలు చదువుకునేటప్పుడు వాడు గీచి గీచి ఖర్చుపెట్టడమే భాస్కర్‌కు ఇబ్బందై కూర్చుంది.

దొడ్డిలో రత్నాన్ని చూడగానే ఆమోఘమైన ఆలోచన వచ్చింది భాస్కర్‌కు. చిన్నప్పుడు వాణ్ని చూడకుండా ఉండడమే గగనమైపోయేదిగాని,ఇప్పుడు మాత్రం పాలేరోడు అనేభావం బలపడి పోయింది. కాని ఇప్పటికీ తను ఇంటికిరాగానే ఎవో కబుర్లు సంతోషంగా చెబుతూనే ఉంటాడు. వాడికి తనంటే వల్లమాలిన అభిమానం ఉందనేది భాస్కర్‌కు తెలుసు.

అలాంటి వెధవదగ్గర డబ్బులుండవనేదీ భాస్కర్‌కు తెలుసు

ఇంటికి పెద్దపాలేరు వాడే. అందుకే వాణ్ని ఆ చిన్ని సహాయం చేసి పెట్టమన్నాడు. కొండంత ధైర్యం నూరిపోశాడు. బయటపడే అవకాశం ఏం లేదన్నాడు. మనిద్దరి మధ్యే ఉండిపోతుందన్నాడు. వంద రకాలుగా ప్రాధేయపడ్డట్లు చెప్పాడు

"చినబాబూ! ఈ పనిమాత్రం నావల్లగాదు" అన్నాడు రత్నం.

"ఓరే రత్నం! ఇక నువ్వుమినహా ఈవిషయంలో నాకెవ్వరు సహాయం చెయ్యరురా. డబ్బులేకుండా వెళ్ళడంకంటే చావడం మెరుగు. ఐన ఏమౌతుంది చెప్పు ? నాన్నగారు ఇంటిదగ్గర లేరుగదా! రెండు రోజులవరకు ఆయన ఎలాగూ రాడు. ఆయనకు తెలిసేది ఉండదు. అంతగా తెలిస్తే నేనున్నాను గదరా ! రేపుసాయంత్రం మాత్రం బండి మాట్లాడి సిద్ధం చేయించు" అని పరిపరి విధాల చెప్పాడు.

కాని రత్నం ఏమి మాట్లాడలేక ఇంటికి చేరుకొన్నాడు.

గేయాలు వంపేవారు నాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది.
గేయాలు త్రిప్పి పంపబడవు.
గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

కుక్కలా దొరోరి సొమ్ముకు కాపలా ఉండడమే వాడికి తెలుసు. రహస్యంగా తనని చినబాబు అడుగుతున్నాడంటే, అది తనకేరోజైన ప్రమాదకరం అనే శంక లేదుగాని, దొరోరికి తెలియకుండా ఏది చెయ్యగూడదని బలమైన భావం.

మాటలన్ని విని మౌనంగా వెళ్ళిపోయిన రత్నం తనకి సహాయపడతాడా? లేదా? అనేదిమాత్రంఅర్థం కాకుండానే ఉంది భాస్కర్‌కు. ఎప్పుడు తెలవారుతుందా? నాణ్ణి మళ్ళీకదిపి ఆపనిపూర్తి చేయిద్దామా అసలు ఆ వెధవ చేస్తాడా చెయ్యడా?అనే ఆలోచనలతో నుదురు రాసుకొంటు ప్రక్కకు తిరిగాడు భాస్కర్.

* * *

పక్షులు అప్పుడే సందడి చేస్తున్నాయి.

రత్నానికి మెలకువ వచ్చింది. వాడి ఆలోచనలకు ఒకదరి కూడా ఎప్పుడో వచ్చింది.

బల్లిలా కావలించుకొని పడుకొన్న కొడుకుని వదిలించుకొని లేచాడు. వాడి వళ్ళంతా వేడిగాఉంది. జ్వరంతోపాటు చలికూడా తగిలినట్లుంది వాడికి. సన్నగా వణుకు తున్నాడు. రాత్రి ఈ ఆలోచన్లతో దగ్గరే ఉన్నా వాడిగురించి పట్టించుకోలేదు. పక్కనే వేసుకు పడుకొన్నప్పుడు వాడివళ్ళు వేడిగాఉన్నా దాని గురించి ఆలోచించనేలేదు.

"ఓలేయ్, ఓలేయ్" అంటు పార్వతిని కంగారుగా తట్టిలేపాడు.

"పిల్లాడి వళ్ళంతా కాలిపోతోందే" అన్నాడు.

బద్ధకంగా కళ్ళు తెరిచిన పార్వతి "నిన్న సాయంత్రం నుంచే నలతగాఉంటే అన్నం పెట్టకుండా జావకాచి ఇచ్చాను" అని లేవకుండానే కొడుకుని ఒళ్ళోకి తీసికొంది.

"చలికూడా తగిలినట్లుందే" అన్నాడు, చొక్కావేసుకొని కండువా తీసుకొంటు. మనకంటే దానికేముందు తెలుసుగా అనే ధైర్యంతో కర్రచేత బుచ్చుకొని వెళుతు —

"సరె నేనెదుతున్నానుగాని పంతులమ్మ గోరి దగ్గర ఏమన్న మాత్రలుంటె అడిగి ఎయ్యి" అంటునే వెళ్ళిపోయాడు రత్నం.

ఆ రాత్రి రాజారావు జనపకట్టల నామిల్ నుండి బండెడు జనపకట్ట రత్నంపేరుమీద ఊరుదాటడం, పట్నంలో అది భాస్కర్ చేతిలోకి డబ్బు రూపంగా చేరిపోవడం జరిగిపోయాయి.

* * *

జనపకట్టలబండిని ఊరుదాటించి ఇంటికి చేరేటప్పుడికి ఊరు, మాలపల్లి మంచినిద్రలో మునిగిపోయి ఉన్నాయి. పెళ్ళైనాక పదేళ్ళకుగాని పుట్టిన కొడుక్కు ఎలాఉందో అనేదిమాత్రం మనసులో పీకుతూనే ఉంది రత్నానికి మాత్రం

గడగడ వణకుతున్న కొడుక్కు దుప్పటికప్పి వాడ్ని గట్టిగా కౌగలించుకొని పడుకొంది పార్వతి, రత్నం ఇంటికి చేరేసరికి.

"ఎట్ట ఉందే"

"ఇంటికాడ బిడ్డకి ఇట్టఉందని తెలుసుగా ఇప్పుడుదాక ఎంరాచకార్యాలు చచ్చినట్టు" అంది.

"పంతులుమ్మగోరి దగ్గిర మందు ఏశావా"

"ఏశాను. మూరి ఏసరిత్తె అది ఏశాను" అంది చాపమీద నుంచి లేస్తు.

కొడుకు నుదిటిమీద చెయ్యిఉంచి "ఉరేయ్ ఉరేయ్" అంటు లేపాడు.

వాడు కళ్ళుతెరచి తండ్రివైపు ఒసారిచూచి మళ్ళీ వణుకుతో మూల్గటం మొదలెట్టాడు.

"ఇప్పుడుదాక ఎక్కడున్నట్టు" మళ్ళీ అడిగింది పార్వతి మొగుడికి అన్నం పెడుతు.

ఓసారి పెళ్ళాం ముఖంలోకి చూసి "నామి సర్దాల్చొచ్చింది లేవే" అన్నాడు.

"రాత్రిపూట వామిసర్దత్తారా ?"

"నేను వెళ్ళిన కాడినుంచి అట్టాగే ఉందా" అన్నాడు సంభాషణ మారుస్తు

"ఊఁ" అంది, ముందు వా ప్రశ్నకు సరైన సమాధానం కావాలన్నట్లు.

"రేపు మంగలి డాట్టరు దగ్గిరికి తీసికెడితే సూదిమందిస్తే అదే తగ్గిపోద్ది" అని గబగబా తిని చెయ్యి కడిగి కొడుకు దరిజేరాడు రత్నం.

మంగలి డాక్టరు సూదిమందు, అరుకు, మాత్రలు ఓ నాలుగు రోజులపాటు ఇవ్వడంతో కాస్త తగ్గుముఖం పట్టింది. అలాగే మరో రెండురోజులు గడిచిపోయాయి. కుర్రాడు కాస్త తేరుకొన్నాడు, ఫరవాలేదు లెమ్మనుకున్నారు. తిండి గింజలు కూడా అమ్మి డాక్టరుగారి డబ్బు కట్టేశారు.

ఉన్నట్లుండి ఏడోరోజు సాయంత్రం మళ్ళీ తిరగబెట్టింది. పూర్తిగా వ్రేలాడి పోతున్నాడు

'ప్రియునికోసం పిలుపు'

—చిత్రం : వి. కుసుమకుమారి

కడుపు

ఆదొక
మాయామందిరం.
కాకపోతే...
జానెడు పరిమాణం గల
అందులోనుండి
సముద్రమంత ఆకలి
అప్పుడప్పుడూ పుట్టడం
సంభవమేనా ?

— వీరపల్లె వీణావాణి

ఖూనీ

పిల్లాడు. గుండెలు బాదుకొంటు తీసికెళ్ళారు డాక్టరు దగ్గరికి.

"ఇప్పటికి నేనేదో చేస్తాను. వెంటనే పట్నం తీసుకు వెళ్ళకపోతే మాత్రం కష్టం" అని తేల్చి పారేశాడు.

చేతిలో చిల్లిగవ్వలేదు, ఉన్నదంతా డాక్టరు జేబులోకే జారిపోయింది. ఏ పనిముట్టు లేదు. రెండు జర్మన్‌సిల్వర్ గ్లాసులు, రెండు సత్తు కుండలు మినహాయించి.

"వెంటనే రాజారావుగారి దగ్గరికి వెళ్ళు. నేను ప్రయాణమవుతూ ఉంటాను" అని పార్వతి చెప్పడంతో పరుగులాంటి నడకతో చేరుకున్నాడు వాడి దొరోరి ఇంటికి. ఒకటి రెండుసార్లు అప్పు అడిగినా లేదన్నాడేగాని ఇవ్వలేదు. ఈసారి ఏమంటాడోనని వాడి మనసు వీకుతూనే ఉంది.

"అమ్మగారు అయ్యగోరు ఉన్నారండీ ?"

"ఉన్నారుగాని వడ్లకొట్టులోంచి ఓ పందుం బయట పడెయ్యరా" అంది. వీకుతున్న మనసుతో ఎంత గబగబా చేసిన ఇంకా ఆలస్యం చేస్తున్నట్లుగానే ఉంది రత్తానికి.

"ఒరే ఏమగోణ్ణి పనిమీద పంపామగాని ఆ నాలుగు గేదెలకి కాస్త గడ్డెయ్యరా" అది పూర్తి చేసుకొని గబగబా రాజారావు కూర్చున్న వరండా చేరుకున్నాడు.

మడత కుర్చీకి చేరగిలబడి ఏదో ఆలోచిస్తున్నాడు రాజారావు.

"అయ్యగోరో" అన్నాడు రత్తం.

"ఏమిటి" కళ్ళు మూసుకొనే సమాధానం ఇచ్చాడు.

"మా సంటోడికి మరీ సుస్తీగా ఉంది. పట్నం తీసికెళ్ళమంటున్నారు. ఓ ఏభై రూపాయ లివ్వండీ."

"ఏంట్రా! జనపకట్టల వామి మరీ తగ్గిపోయి ట్లుంది ఈ వారంరోజుల్లో."

గతుక్కుమంది రత్తం ప్రాణం. నిదానంగా తమాయించుకొని "పచ్చగడ్డి తక్కువగా ఉంది కదుండీ" అన్నాడు.

కాసేపు ఇద్దరి మధ్య మౌనం. చివరికి నోరు పెగల్చుకొని "ఆడికి మరీ ఇదిగా ఉందుండీ. డబ్బు లిత్తే తొందరగా తీసికెడతాను" అన్నాడు రత్తం.

"ఏరా రత్తిగా నీ దగ్గరి డబ్బులేదూ? బండెడు జనపకట్టలమ్మిన డబ్బు ఏమైపోయిందిరా నా కొడక! నేను లేనప్పుడు చేస్తే మాత్రం వాకు తెలవదను కొంటున్నవుర్రా కంత్రి నా కొడక! నేను ఎక్కడున్న ఇక్కడ ఏమేమి జరుగుతోందో ఎప్పుడుకప్పుడు తెలుత్తాదిరా! నీ బాబు ముఖం జూసి వొదుల్తున్నారా, నిప్పులాంటోడి కడుపున పుట్టావుగదరా ఎదవ నా కొడకా! ఇంకోణ్ణైతే కండకి కండ వొలిచేవాణ్ణి. ఇక నువ్వు నా దొడ్డా అడుగెట్టొద్దు. 'పోరా' లంజ కొడక" చివరిమాట మాత్రం ఉరిమినట్లు అన్నాడు.

నోరు పెగల్చుకొని ఏదో చెప్పబోయాడు రత్తం.

"ఇంక నువ్వు నాతో ఒక్క మాట మాట్టాడొద్దు. నిన్ను చూస్తుంటే నిలువునా కాల్చబుద్ధి పుడతోంది. నోరు లేనాటి కడుపురా మీరు కొట్టేది. పోనా కొడక బయటకి, ఇంక నా ముందు నించొన్నావంటే ఏం చేస్తానో నాకే తెలియదు" అంటూ ఉగ్ర నరసింహ రూపం దాల్చాడు రాజారావు.

వికల్పమైన మనసుతో బయటపడ్డాడు రత్తం. పదేళ్ళనుండి తినగామిగిలింది రాజారావు దగ్గర దాసింది పార్వతి. దానికి దీనికి సరి అనుకొన్నాడు రాజారావు.

భారమైన అడుగులు వేసుకొంటు నిదానంగ నడుస్తున్నాడు రత్తం, ఏమి పాయిసోని మనసుతో.

దూరంగా వస్తున్నా మనిషిని చూసి తన బాధలన్ని తీర్చడానికి వచ్చిన దేవుడిలా సంతోష పడ్డాడు. వంద రూపాయలు పేకాటలో పోగొట్టు కున్నవాడు, లక్ష రూపాయలు లాటరీలో వచ్చినంత సంతోష పడ్డాడు.

గబగబా అడుగులు పడ్డాయి చినబాబుకు దగ్గరౌతు.

"చినబాబూ !"

"ఏంట్రా ?"

"ఆ సంగతి అయ్యగోరికి తెలిసింది."

"ఇట్లా అని చెప్పావా ?"

"చెప్పలేదు."

"చెప్పబోక" అంటూ చెకచెక వెళ్ళిపోయాడు. "చినబాబు" అని గట్టిగా అరిచాడు. అది వినిపించినా వినిపించట్లు తీవిగా వెళ్ళిపోతున్నాడు చినబాబు అనే రాజారావుగారి రెండో అబ్బాయి బాస్కర్. తన కాళ్ళక్రింద ఉన్న భూమిని ఎవరో ఒక్కసారి త్రవ్వేసినట్లుంది రత్తానికి. ఈ ఇళ్ళు చెట్లు గిర్రున ఎగతాళి చేస్తు తిరుగుతున్నట్లు అనిపించింది రత్తానికి. అడుగులు తడబడుతున్నాయి.

* * *

డబ్బులు తీసుకురావడానికి వెళ్ళిన మనిషికోసం క్షణంక్షణం ఎదురు చూస్తోంది.

మూలుగుకూడా మానేశాడు కుర్రాడు

పట్టణానికి వెళ్ళి చివరిబస్సు కాలంకూడా దాటిపోయింది. నిశిరాత్రి. ప్రక్కఇంటి వాళ్ళని లేపి పంపింది. రాజారావుగారి ఇంటికివచ్చి వెళ్ళాడని చెప్పారు. కోళ్ళు కూశాయి. రత్తం జాడలేదు.

పార్వతి ఆలోచన ఏది నమ్మడానికి బలంగా నిలబడడంలేదు. ఏదోచెయ్యాలి, ఏమిచెయ్యలేని స్థితి.

తెల్లవారుతోంది. రత్తం తంకాళ్ళల్లో పెట్టుకొని గోడప్రక్కనే కూర్చుని ఉన్నాడు.

మొగుడ్ని చూడగానే మనసులో ఆశచావక బుజాలు పట్టుకొని కుదిపి అడిగింది -- "డబ్బులు తెచ్చావా అని" తీసుకురాలేదని ఆమెకు పూర్తిగా తెలుసు.

ఏం చెబుతాడు? తనని పాలేరుతనంనుంచి తీసేశారు అని చెబుతాడా? దొంగతనం మీదవేసి చినబాబు పారిపోయాడని చెబుతాడా ? మనలిడ్డ చావడం కాయమని చెబుతాడా ?

ఒకసారి జీవంలేని ముఖంతో పెళ్ళాంవైపు చూసి తలదించేసుకొన్నాడు.

మొగుణ్ణివదిలి మంచంవైపు శ్వాస ఆగిం కొడుకునుచూసి బావురుమంది పార్వతి.